GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం- నవంబర్ 29-2023 పేజీలు : 4

గోవిందా గోవింద
మాఘమాసం కాశిలో 9 రాత్రులు నిద్రించుట.
మరియు గయా, ప్రయాగ, అయోధ్య,
నైమిశారణ్యం. 15 రోజుల యాత్ర.
అన్ని సదుపాయాలతో
ఛార్జ్ రూ 21000/-. 10-02-2024న
రైలులో బయలుదేరుట.
శ్రీ యతిరాజ్ ట్రావెల్ సర్వీస్,
విశాఖపట్నం (ఏ.పి.)
ఫోన్: 7036937714

## ఓటుకు పదివేలు ఇస్తున్న బిఆర్ఎస్ ను
# చిత్తుగా ఓడించాలని రేవంత్ రెడ్డి పిలుపు



**టీ మీడియా, నవంబర్ 28, కామారెడ్డి :** కేసీఆర్‌ను గెలిపిస్తే కామారెడ్డిలో వేల కోట్ల విలువైన భూములను కబ్జా చేస్తారని హెచ్చరించారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. మంగళవారం కామారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ, కామారెడ్డిలో ఓటుకు రూ.10 వేలు ఇచ్చి ఓట్లను కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ చూస్తోందని, కేసీఆర్ ఇచ్చే రూ.10 వేలకు ఆశపడి బీఆర్ఎస్‌కు ఓటు వేయవద్దన్నారు. తెలంగాణను దోచుకోవాలంటే భయపడేలా కామారెడ్డి ప్రజలు కేసీఆర్‌కు శిక్ష విధించాలన్నారు. కేసీఆర్ మాయమాటలు, కేటీఆర్ నక్కజిత్తులు నమ్మి బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మోసపోవడం ఖాయం అని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వని కేసీఆర్‌కు ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. ఐదేళ్లుగా కేసీఆర్ సర్కార్ రుణమాఫి పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. అందుకే కామారెడ్డి ప్రజలు తెలంగాణ దశ దిశను మార్చే తీర్పును ఇవ్వాలని కోరారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకుంటా మన్నారు. బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, రైతులు పండించే పంటకుగిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని చెప్పారు. కామారెడ్డిలో అన్ని గ్రామాలను తిరిగి మీ అందరి కష్టసుఖాలను తెలుసుకోవాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాలేకపోయాన్నారు. భవిష్యత్ కామారెడ్డిలో గ్రామగ్రామంలో పర్యటించి ప్రజలను కలుస్తానని ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటాన్నారు. అందరు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు.

# 50 ఏండ్లలో ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు
## మంత్రి మహమూద్ అలీ



టీ మీడియా, నవంబర్ 28, హైదరాబాద్:

తెలంగాణలో గంగా జమున తెహజీబ్ కొనసాగుతున్నదని మంత్రి మహమూద్ అలీ అన్నారు. 50 ఏండ్లుగా ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సెక్యులర్ తెలంగాణ కొనసాగుతున్నదని చెప్పారు. ముస్లిం బిడ్డల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటుచేశామన్నారు. పేద ముస్లిం ఆడబిడ్డలకు షాదీ ముబారక్ ఒక వరమని తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మైనార్టీ నేతలతో కలిసి మంత్రి మహమూద్ అలీ మీడియాతో మాట్లాడారు. పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందిస్తున్నామన్నారు. 3 వేల మంది విద్యార్థుల విదేశీ విద్యకు సహాయం చేశామని తెలిపారు. మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్యకు రూ.20 లక్ష స్కాలర్‌షిప్ ఇస్తున్నామన్నారు. ముస్లింలలో వృత్తిదారులకు రూ.లక్ష మైనార్టీ బంధు సాయం అందిస్తున్నామని వెల్లడించారు. మైనార్టీల సంక్షేమానికి ఏడాదికి రూ.2,200 కోట్ల బడ్జెట్ కేటాయించామన్నారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే అనేక రెట్లు ఎక్కవ బడ్జెట్ అన్నారు. అన్ని సంక్షేమ పథకాలు మైనార్టీలకు అందుతున్నాయని చెప్పారు. కులం, మతం చూడకుండా అన్నివర్గాలకు ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని వెల్లడించారు. అన్ని మతాలవారి పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు.

# దేశంలోనే కామారెడ్డిని ఆదర్శం చేసస్తాం

- **రోడ్డు షోలో మంత్రి కేటీఆర్**



**టీ మీడియా, నవంబర్ 28, కామారెడ్డి :**

కామారెడ్డి నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఇవాళ జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కేసీఆర్ పోటీ చేస్తున్నారని గుర్తు చేశారు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే గ్రామాలు అంధకారంగా మారుతాయని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. అన్నివర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ రద్దు చేసినప్పటికీ కొందరు నాయకులు దానిని రాజకీయంగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కామారెడ్డి ఎమ్మెల్యేగా ఉండడం ఇక్కడి ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. అంతేకాకుండా 5లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని చెప్పారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద మహిళలకు మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో నిర్వహించిన రోడ్డు షోకు భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా పార్టీ అధ్యక్షులు ముజీబ్ పాల్గొన్నారు.

## తెలంగాణ మార్పు రావాలంటే...
# కెసిఆర్ ను ఓడించండి

### ఓటర్ల కు ప్రియాంకా గాంధీ పిలుపు



**టీ మీడియా, నవంబర్ 28, జహీరాబాద్ :** తెలంగాణలో మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ అన్నారు. కేసీఆర్ కు బైబై చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. చత్తీస్ గఢ్ లో కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు. జహీరాబాద్ లో ప్రియాంక రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. బీఆర్ఎస్ అత్యంత ధనిక పార్టీ అని%ా% అంత డబ్బు ఆ పార్టీకి ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడి సంపాదించుకున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి పాలన చేస్తున్నారని..అంతా అవినీతి ప్రభుత్వమేనని,. ఇలాంటి సీఎం మనకు అవరసమా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఉద్యోగాలు రాలేదని, కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ తో భూములను లాగేసుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. అదానీ, అంబానీలకు బీజేపీ కొమ్ముకాస్తోందని విమర్శించారు. తెలంగాణలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయానని ప్రియాంక అన్నారు. ఉద్యోగ పరీక్షల పేపర్లను కూడా లీక్ చేసి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.

# కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుంది

**సీఎం జగన్**



**టీ మీడియా, నవంబర్ 28, అమరావతి:** కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుందని,రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని సిఎం జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగానికి సంబంధించి పలు ప్రారంభోత్సవాలు, పలు ప్రాజెక్టుల పనులకు వర్చువల్ పద్ధతిలో ఆయన శంకుస్థాపన చేశారు. సబ్‌స్టేషన్లు, విద్యుత్ ప్రాజెక్టులకు కలిపి మొత్తంగా సుమారు రూ.6600 కోట్ల విలువైన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో హెచ్‌పీసీఎల్‌తో రూ.10వేల కోట్ల విలువైన ప్రాజెక్టుపై అవగాహనా ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. 28 సబ్ స్టేషన్లలో కొన్నింటిని ప్రారంభించామని, కొన్నింటి పనులు ప్రారంభిస్తామన్నారు. గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు, వీఆర్‌పురం, ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవలే తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లే లేకపోవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయని అక్కడి వారు చెప్పారని పేర్కొన్నారు. ఆ సమస్యను పరిష్కరిస్తూ.. అక్కడ సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తూ అక్కడి ప్రజలకు అంకితం చేస్తున్నామని సీఎం జగన్ వెల్లడించారు. 12 సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తున్నాం, 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్ ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు ఇచ్చే వ్యవస్థను క్రియేట్ చేస్తున్నామన్నారు. రైతులకు 9 గంటలపాటు పగటిపూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టామన్నారు. రూ.1700 కోట్ల తో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ.2.4లకే యూనిట్ ధరతో సెకీతో ఒప్పందం చేసుకున్నామన్నారు. మరో 25 సంవత్సరాలపాటు రైతులకు ఎలాంటి ఢోకా లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నామని.. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నారు. ఇప్పుడు సగటున రూ.2.4కే యూనిట్ ధర వచ్చే పరిస్థితుల్లోకి అడుగులు వేస్తున్నామన్నారు. దాదాపు రూ.3099 కోట్లతో సబ్‌స్టేషన్ల కోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించామని, మరి కొన్నింటి పనులు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు.రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్‌కు శ్రీకారం చుడుతున్నామని సీఎం జగన్ వెల్లడించారు. రూ. 6500 కోట్ల పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. అవేరా స్కూటర్స్ తయారీ సంస్థకు శ్రీకారం చుడుతున్నామన్నారు ముఖ్యమంత్రి జగన్. ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. లక్ష స్కూటర్ల ఉత్పత్తి దిశగా సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. తాజా పెట్టుబడి వల్ల అదనపు ఉద్యోగాలు వస్తాయన్నారు. 28 సబ్ స్టేషన్లలో 200 మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. 850 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు వల్ల 1700 ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. హెచ్‌పీసీఎల్‌తో రూ.10 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నామన్నారు. సోలార్,విండ్, పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారని.. దాదాపుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

# నేను చేసిన పనులు చూసి ఓటెయ్యండి

**మంత్రి నిరంజన్ రెడ్డి**



**టీ మీడియా, నవంబర్ 28, వనపర్తి బ్యూరో :** తొమ్మిదిన్నరేళ్లుగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఎమ్మెల్యే, మంత్రిగా నేను చేసిన పనులు మీ ముందు పెట్టాను. మీ అండతో, కేసీఆర్ సహకారంతో తెచ్చిన నీళ్లతో పండిన వరి కుప్పలు చూపిస్తూ ప్రజలు మళ్లీ మీకే ఓటేస్తామని హామీ ఇస్తున్నారు.అందరి సహకారంతో వనపర్తి జిల్లాకేంద్రంలో రోడ్లు వెడల్పు చేసినం,జిల్లా ఏర్పాటుతో పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రవేట్ సంస్థలు, షోరూంలు ఏర్పాటయ్యాయి. 1లక్ష 20 వేల ఎకరాలకు సాగు నీరు తెచ్చిన, నియోజకవర్గానికి తాగునీరు తెచ్చి అనేక గోదాంలను నిర్మించుకున్నాం.భవిష్యత్తులో దేశానికి అన్నం పెట్టె స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగింది. త్వరలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రానున్నాయి .. రాష్ట్రంలో, దేశంలో రేపటి భవిష్యత్తు మొత్తం వ్యవసాయమే.ఒక పనిని మొదలు పెడితే అది పూర్తి అయ్యే వరకు వదిలి పెట్టను.

ఉమ్మడి పాలమూర్ జిల్లా లో 5 ఏండ్ల కాలంలో 17 వేల మందికి సి ఎం సహాయ నిధి చెక్కులను ఇప్పించినం. 3 వేల డబులు బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందించాం .. 250 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రతి ఒక్కరి గురించి సర్వే చేయించి స్వంత స్థలం లేని వారిని గుర్తించి ప్లాట్లు ఇవ్వడం జరుగుతుంది స్వంతం ఇల్లు లేదు అని ఎవరు భాదపడవద్దు అనేదే నా లక్ష్యం.కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తున్నారు. తాము ఎం చేస్తారో చెప్పాలి కానీ నన్ను తిడితే ఓట్లు పడవు.మాకు నాయకత్వం చేసే వాడు కావాలి అప్పుడే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుంది.తెలంగాణ ఉద్యమం లో 14 ఏండ్లు, 9 ఏండ్లు ప్రభుత్వం లో పని చేసిన నియోజకవర్గం లో అందరు తెలుసు అందరికి నేను తెలుసు వనపర్తికి, వనపర్తి ప్రజలకు మంచి చేశాను.ఎవరికీ చెడు చేయలేదు.నిత్యం కొనే ప్రతి వస్తువులో అన్నీ ఆలోచించి జాగ్రత్తలు తీసుకుని ఎంపిక చేసుకుంటాం. మన జీవితాలకు, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు ఇవి జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ 6 గ్యారంటీలు వారంటీ లేనివి, పని చేసిన వారికి అవకాశం ఇచ్చామని వనపర్తి ప్రజలు రాష్ట్రం మొత్తం తెలిసేలా బిఆర్ ఎస్ ను గెలిపించాలి.నాలుగు నెలలగా చుక్క నీరు లేకున్నా పంటలకు సాగునీరు అందించడం జరుగుతున్నది.వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రూ 500 లు ఇచ్చే వారికి ఓటు వేయాలా అభివృద్ధి చేసే కేసిఆర్ ప్రభుత్వం కు ఓటు వేద్దామా అభివృద్ధి చేసిన వైపు నిలబడుదాం.బాగా పనిచేసిన మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించే బాధ్యత మనదరిపై ఉంది. నియోజకవర్గంను అభివృద్ధి చేసే బాధ్యత మంత్రి నిరంజన్ రెడ్డిది.ఈ ఎన్నికల్లో కూడా మంత్రి నిరంజన్ రెడ్డి గెలవడం ఖాయం. గత 30 రోజులుగా చూస్తున్న ఎక్కడికి వెళ్లిన ప్రజలు ఆదరిస్తున్నారు. మూడేళ్ల కింద కరోనా లాక్ డౌన్ ప్రపంచం మొత్తం బంద్ అయింది తెలంగాణ లో ఒక్క వ్యవసాయం మాత్రం నడిచింది అందుకు కారణం సిఎం కేసిఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి. 60 లక్షల టన్నుల ధాన్యం నుండి 3 లక్షల టన్నుల ధ్యానం పండుతుంది.రైతులు వచ్చి డిల్లీ లో ధర్నాలు చేసారు మిగితా రాష్టంలో కానీ రైతాంగానికి అండగా నిలిచి పెట్టుబడి అన్ని వసతులు కల్పించడం వల్ల ఒక్క రైతు ధర్నా జరుగలేదు. గ్యాస్ సిలిండర్ ను ప్రభుత్వం సబ్సిడీ భరించి రూ 400 లకే ఇస్తున్నాము.నిరంజన్ రెడ్డి గెలవడం ఖాయం. మళ్ళీ రాజీవ్ చౌరస్తా లో విజయోత్సవ సభ ఇక్కడ జరుగుతుంది.జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎటు చుసిన పచ్చని పంట పొలాలతో కనబడుతుంది. అన్ని రంగాల్లో మంత్రి చేసిన కృషి ఎనలేనిది. మంత్రి నిరంజన్ రెడ్డి కి భారీ మెజారిటీని అందించాలి అన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ప్రజలకు సేవకునిగా ఉంటా

## డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



**టీ మీడియా, నవంబర్ 28, కాగజ్ నగర్ :**

ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు సేవకునిగా పనిచేస్తూ పేదల కష్టాలు తీర్చుతానని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారం చివరి రోజు కాగజ్ నగర్ పట్టణంలో భారీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. బట్ పల్లి చౌరస్తా నుంచి మొదలైన ర్యాలీ ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది.ర్యాలీ ఉద్దేశించి మాట్లాడుతూ సిర్పూర్ ప్రాంతంలో సహజ వనరులను అక్రమంగా దోచుకుంటున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దుష్టపాలన పోవాలంటే బీఎస్పీ గెలవాలన్నారు.ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపిస్తే నాణ్యమైన విద్య,వైద్యం అందిస్తామన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించడంతోపాటు ఎస్పీఎం కంపెనీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఎస్పీని ఓడించేందుకు బీఆర్ఎస్, బిజెపి,కాంగ్రెస్ పార్టీలో కుట్రలు చేస్తున్నాయన్నారు.ఈ ప్రాంతంలో దోపిడీ,దౌర్జన్యాలు పోవాలంటే బీఎస్పీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కాగజ్ నగర్ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ ర్యాలీలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, నియోజవర్గం ఇంఛార్జి దుర్గం మోతీరాం, పట్టణ అధ్యక్షులు ముస్తఫీజ్, ఇంచార్జి షబ్బీర్, కౌన్సిలర్లు మినాజ్,శ్రీలత మహేష్, లావణ్య శరత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మత కల్లోలాలకు కారణమైన కాంగ్రెస్‌ను, అవినీతి కెసిఆర్ ను చిత్తుగా ఓడించండి

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 28, హైదరాబాద్ :**
గాంధీ కుటుంబం వల్లే దేశ విభజన జరిగిందని.. హైదరాబాద్‌లో మత కల్లోలాలకు కాంగ్రెస్సే కారణమన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడుతూ, మజ్లిస్ పార్టీని ఎదుర్కొన్నది బీజేపీ ఒక్కటేనని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ గుండాయిజాన్ని బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో సహించదని.. దళిత, బీసీ యువత బీజేపీ వెనుక నిలబడ్డారని ఆయన తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమంలో వందలాది మందిని కాంగ్రెస్ పార్టీ కాల్చి చంపిందని ఆయన దుయ్యబట్టారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలకు కాంగ్రెస్సే కారణమని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. మజ్లీస్ పార్టీని పెంచి పోషించింది కాంగ్రెస్ వాళ్లేనని ఆరోపించారు కేంద్ర మంత్రి , తాము గతంలో పాదయాత్రలు చేస్తే ముస్లిం మహిళలు బయటకు వచ్చేవారు కాదని తెలిపారు. కానీ ఇప్పుడు ముస్లిం ఆడబిడ్డలు బీజేపీని ఆదరిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో డిసెంబర్ 3 తర్వాత బీసీ ముఖ్యమంత్రిని చూస్తారని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజాస్వామ్యానికి సంబంధించిన పండగ 30వ తేదీన జరగనుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, ప్రజాస్వామ్యం గెలవాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. కుటుంబ, అవినీతి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పనున్నారని.. బీఆర్ఎస్ చేతిలో మరోసారి పడి మోసపోవద్దని ఆయన హితవు పలికారు. బీజేపీని ఆశీర్వదించాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను బహిష్కరించాలని కిషన్ రెడ్డి తెలంగాణ ప్రజలను కోరారు..



## పట్టణంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

**టీ మీడియా, నవంబర్ 28, పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి అద్యక్షతన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు భారీగా ర్యాలీ నిర్వహించారు. కేసీఆర్ మేనిఫెస్టో ఇంటింటి ప్రచారం మంగళవారం చివరి రోజు కావడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, వనపర్తి ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ ముఖ్య నేతలు, నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పెబ్బేరు పట్టణ పరిధిలోని చెలిమిళ్ళ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నుండి ప్రధాన రహదారుల వెంట బస్టాండ్ కూడలి వరకు దాదాపుగా 7వేల మంది స్వచ్ఛందంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మూడవ సారి ముఖ్యమంత్రిగా అధిక మెజారిటీ తో గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని, వనపర్తి ఎమ్మెల్యేగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లక్ష మెజారిటీతో వనపర్తి ఎమ్మెల్యేగా గెలుపొందాలని, ఆయన అభిమానులు జై.. కేసీఆర్, నిరంజన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ప్రధాన రహదారుల వెంట భారీర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేయాలంటూ నినాదానాలు చేశారు. దీంతో ప్రధాన రహదారులన్నీ గులాబీమయంగా మారాయి. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణం మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, సాయినాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్ యం.కర్రెస్వామి, స్థానిక మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరాం రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ నాయకులు వల్లపురెడ్డి శ్రీధర్ రెడ్డి, పట్టణంలోని వివిధ వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఐజాక్, వెంకటయ్య, విశ్వరూపం, ఒడ్డెఈశ్వర్, శంకర్ నాయుడు, శివ, జ్ఞానేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, శివ శంకర్ గౌడ్, సర్వ రెడ్డి, నరసింహా గౌడ్, జీబీఆర్ ముఖ్య నాయకులు, బీ ఆర్ఎస్ కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## లక్షెట్టిపేటలో కాంగ్రెస్ పార్టీ చివరి రోజు ప్రచారం

**టీ మీడియా, నవంబర్ 28, లక్షెట్టిపేట :**
మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆఖరి రోజు మున్సిపాలిటీ లో పలు వార్డ్ లలో గడప గడపకి ప్రచారం చేస్తూ.. లక్షెట్టిపేట మున్సిపాలిటీ లోని బీట్ బజారు మెయిన్ రోడ్ వెంబడి బారి ఎత్తున్న బైక్ ర్యాలీ నిర్వహించి జై కాంగ్రెస్ అని నినాదాలతో హోరెత్తించ్చి ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్ పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్, రాజు, చిన్న రమేష్,ముక్రం, బొప్పు సతీష్, షాహిద్ అలీ, అమీర్, అబ్బుభాయ్,రంజిత్ బాణాల రమేష్, హాజీ, హఫీజ్, స్మిత్, బాలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో భారీగా కాంగ్రెస్ రోడ్ షో

**టీ మీడియా, నవంబర్ 28, పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కార్పాకుల వెంకటరాములు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు స్వచ్ఛందంగా 6వేల మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని నియంత పరిపాలనను అంతమొందించేందుకు ప్రజలు నడుం బిగించాలని కోరారు. సీఎం కేసీఆర్ మోసపూరితమైన కల్లబొల్లి మాటలతో రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నాడని, అన్యాయ అక్రమ పరిపాలన నుండి వనపర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి వనపర్తి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు పి శివ సాయి, గంధం రాజశేఖర్, సర్వేశ్వరం, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి**




**టీ మీడియా, నవంబర్ 29, వనపర్తి బ్యూరో :**
ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఐపీఎస్, ఎన్నికల పరిశీలకులు శ్రీ సోమేష్ మిశ్రా, పోలీస్ పరిశీలకులు శ్రీ రాజీవ్ మల్హోత్రా, జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి పోలీసు అధికారులకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం సాయంత్రం అర్జి గార్డెన్ నందు సాదారణ పరిశీలకులు శ్రీ సోమేష్ మిశ్రా, పోలీసు పరిశీలకులు రాజీవ్ మిశ్రా,జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్, ఐఏఎస్ సి ఏ పి ఎఫ్ కమాండెంట్, యూపిఎస్ఏపి, కర్నాటక పోలీస్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.
ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఆర్మూడ్ పోలీస్ బలగాల అధికారులకు, సి ఏ పి ఎఫ్ కేంద్ర బలగాలకు, కర్ణాటక పోలీసులకు వనపర్తి జిల్లా పోలీసులకు అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీ న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో యూపిఎస్ఏపి బలగాలు, సిపిఎఫ్ బలగాలు, కర్ణాటక పోలీసులకు, వనపర్తి జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ , ఎన్నికల రోజు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ బందోబస్త్ మరియు మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్ అత్యవసర పరిస్థితి సమయంలో విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల రోజు పొలింగ్ కేంద్రాల వద్ద జాగ్రత్తగా ఉండాలని ఓటింగ్ సమయం పూర్తి అయిన వెంటనే పోలింగ్ కేంద్రాలలో గేట్ మూసి వేయాలని, ఒక వేళ క్యూ లో ఓటర్లు ఉన్నట్లు ఐతే ఎన్నికల అధికారులు వారికి టోకెన్ ఇచ్చి లైన్ లో ఉంచుతారని అందరు ఓటింగ్ పూర్తి అయ్యేవరకు బందోబస్తు లో జాగ్రత్తగా భద్రతా సిబ్బంది ఉండాలని అన్నారు. వసతులకు సంబందించి కేంద్ర బలగాల కు ఏ సమస్య ఉన్న వనపర్తి డీఎస్పీ ఆనంద రెడ్డి కి తెలియజేయాలని అన్నారు. ఓటింగ్ ఆనంతరం ఈవీఎం బాక్స్ లను వనపర్తి కి స్ట్రాంగ్ రూమ్ కు తరలించే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సాధారణ పరిశీలకులు శ్రీ సోమేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 30న ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్, 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఎన్నికలకు బందోబస్తులో పాల్గొనాలని, ఈనెల 29న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించే క్రమం లో చాలా జాగ్రత్త వహించాలని, ఈవీఎం లను పోలీసు బందోబస్తు మధ్య తరలించాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక 30 సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కు పోలీస్ బందోబస్తుతో తీసుకురావాలన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 57 రూట్లు,వారీగా బందోబస్తుతో ఈవీఎం సామగ్రితో తరలించాలన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోలింగ్ రోజున ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలింగ్ అధికారికి తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని వారు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అడిషనల్ శ్రీరామదాసు తేజావత్, డి ఎస్ పి శ్రీ ఆనంద రెడ్డి, జిల్లా సిఐ లు యస్ఐ లు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని



**టీ మీడియా, నవంబర్ 28, మహానంది:**
రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని సచివాలయం వద్ద పల్లెకు పోదాం కార్యక్రమం సర్పంచ్ కళ్లే శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సచివాలయం పరిధిలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పట్టిక బోర్డును మండల వైసిపి నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని మాట్లాడుతూ గత పాలనలో సంక్షేమ పథకాలు ఎప్పుడు అందేవి కాదని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని,ఈ విషయంలో ప్రజలందరూ గమనించాలన్నారు.ఈ సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ఇలానే జరగాలంటే మరల మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన ఇన్ని సంవత్సరాలలో సంక్షేమ పథకాలు తీసుకువెళ్లిన ఘనత ఒక జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఏ సంక్షేమము అందించారో, ఒకసారి అవకాశం వచ్చాక జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి ఏ సంక్షేమ పథకాలు అందించారో గమనించి, మళ్ళి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. జగనన్న ప్రభుత్వం గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా ఎస్టీ,ఎస్సీ,బీసీ, మైనార్టీ, వర్గాలకు ఆర్థికంగా వెనుకబడిన వారికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేయూతని అందిస్తూ వచ్చిందని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే పథకాలన్నీ అమలు అవుతాయని అన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి ప్రజల సల్లని దీవెనలు పొందుతున్నారని అన్నారు. అనగారిన వర్గాలకు అండగా ఉండాలని, సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని, సామాజిక వర్గాలకు ఉన్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, భూపాల్ రెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ నాగభూపాల్ రెడ్డి, జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, మహానంది దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్, వైసిపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, ఏపీవో మనోహర్, ఎంపీటీసీ స్వరూప, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు సుప్రీంలో ఊరట..

- బహిరంగ సభలు, ర్యాలీలకు గ్రీన్ సిగ్నల్

**టీ మీడియా, నవంబర్ 28, న్యూఢిల్లీ :**
సుప్రీం కోర్టులో బెయిల్ పై చంద్రబాబు నాయుడకి ఊరట లభించింది. ది.స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో 17 ఏపై జడ్జిమెంట్ వచ్చిన తరువాత టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు కేసు వింటామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. మంగళవారం స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దుపై విచారణ జరిపిన సుప్రీం తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది. మంగళవారం స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దుపై విచారణ జరిపిన సుప్రీం తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది. రాజకీయ ర్యాలీలు, సభలు, సమావేశాలూ నిర్వహించకుండా చంద్రబాబును కట్టడి చేయాలన్న సీఐడీ అభ్యర్ధనను సుప్రీం తోసిపుచ్చింది. స్కిల్ కేసు గురించి మాత్రమే చంద్రబాబు బహిరంగంగా వ్యాఖ్యలు చేయరాదని సుప్రీం తేల్చిచెప్పింది. ఇరు పక్షాలూ స్కిల్ కేసు గురించి బహిరంగంగా వ్యాఖ్యానాలు చేయరాదని పేర్కొంది. రాజకీయ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి చంద్రబాబుకు అనుమతినిచ్చింది. అలాగే మధ్యంతర బెయిల్ సమయంలో ఏపీ హైకోర్టు విధించిన షరతులను కొనసాగించాలన్న సీఐడీ అభ్యర్థనను కూడా న్యాయస్థానం అభ్యంతరం తెలిపింది.

# ప్రజల ఆశీర్వాదం బిఎస్పి పార్టీ పైనే ఉంది

- దేవరకద్ర బిఎస్పి అభ్యర్థి బసిరెడ్డి సంతోష్ రెడ్డి


**టీ మీడియా, నవంబర్ 28, సీసీకుంట:**
నవంబర్ 9 తారీఖున బిఎస్పి పార్టీ బలపరిచిన దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి గా బసిరెడ్డి సంతోష్ రెడ్డి నామినేషన్ వేయ్యడం జరిగిందని, గడిచిన 19 రోజులు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్ట, సుఖాలు తెలుసుకుంటు ప్రచార%శీ% చెయ్యడం జరిగిందని బసిరెడ్డి అన్నారు. ప్రజల నుండి ప్రభుత్వం పై వ్యతిరేకత చాలా ఉందని బసిరెడ్డి అన్నారు. తెలంగాణ లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే, ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఎన్నికల్లో గెలిచినా సీఎం కెసిఆర్, ఎమ్మెల్యే ఆల ఉద్యోగాలు ఎంతమందికి ఇచ్చారో, కనీసం ఒక్కరికి అయినా న్యాయం చేశారా చెప్పాలని దేవరకద్ర బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే బసిరెడ్డి అన్నారు. ఈ



ప్రజాక్షేత్రం లో గెలిచినా, ఓడినా నేను ఎల్లపుడు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్ట, సుఖల్లో పాలుపంచుకుంటు, రానున్న రోజుల్లో ఎప్పుడు జనం మధ్యలో ఉంటూ, జనం కోసమే పనిచేస్తానని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డబ్బులతో ఓట్లు కొనుక్కోవాలని చూస్తున్నారని అన్నారు.
డబ్బులకు అమ్ముడుబోయే గుణం కాదని, నిరూపించాల్సిన టైమ్ వచ్చిందని అన్నారు. ఇప్పటి వరకు వివిధ గ్రామాల్లో ప్రచారం చేసే సమయంలో బిఎస్పి సిద్ధాంతాలు నచ్చి పార్టీలో 980 మంది స్వచ్ఛందగా పార్టీలో జాయిన్ అయ్యారని, వాళ్ళు కనీసం ఒక్క రూపాయి కూడా అడగలేదని, మా దగ్గర డబ్బు లేకపోయినా మంచితనం, పక్క వారికీ సహాయం చేసే గుణం ఉందని అన్నారు. తప్పకుండ గెలుస్తామనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి ఏటా 100 మంది నిరుద్యోగ విద్యార్థులకు విదేశీ విద్య, డాటా ఎ1శిక్షణ, ప్రతి వ్యవసాయ రైతుకు మద్దతు ధర తొ పండించిన పంట కొనుగోలు. కచ్చితమైన రాయితి, ధరణి పోర్టల్ రద్దు, జాబ్ కార్డు, పల్లెల్లో 150 రోజులు ఉపాధి హామీ పనులు, రోజు కూలికి 350కి పెంపు, కూలీలకు ఉచిత రవాణా, ఆరోగ్య బీమా, ప్రతి కుటుంబనికి 1 లక్ష ఆరోగ్య బీమా,, మహిళలకు ఉచిత వాసింగ్ మిషన్, స్మార్ట్ ఫోన్, డ్రైవింగ్, శిక్షణ వంటి పథకాలు ప్రవేశపెడుతున్నట్లు బసిరెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసే ముందు ప్రజలు ఒక్కసారి అలోచించి వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. బహుజన వాదం బ్రతికి ఉండాలంటే, ఏనుగు గుర్తు పై ఓటు వెయ్యగలరని విజ్ఞప్తి చేశారు.

## చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 28, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం వనపర్తి పట్టణంలో కొనసాగింది. ఈ ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులు మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని నాయకులు ప్రసంగించారు. వనపర్తి పట్టణంలోని 21వ వార్డు మారెమ్మకుంట నుండి శ్రీరామ టాకీస్ - ఫరీద్ మిల్లు - పీర్లగుట్ట - చందాపూర్ రోడ్డు - సాగర్ కాలనీ - సాయి నగర్ రామాలయం - ఆర్టీసీ కాలనీ - నంది హిల్స్ - కేడిఆర్- రాంనగర్ కాలనీ - వివేకానంద చౌరస్తా - కొత్తకోట రోడ్ భగీరథ విగ్రహం వరకు ఎన్నికల ప్రచారం కార్నర్ మీటింగ్ కొనసాగింది వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పాల్గొన్నారు.ఈ కార్నర్ మీటింగ్ లో జిల్లా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ మహిళ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ మత్స్యకార దివ్యాంగుల సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వనపర్తి పట్టణ ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## క్షయ వ్యాధి నిర్మూలనే మనందరి ధ్యేయం

**టీ మీడియా, నవంబర్ 28, మహానంది:**
క్షయ వ్యాధి నిర్మూలనే మనందరి ధ్యేయం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భగవాన్ దాస్ అన్నారు.మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారు 21మంది టీబీ పేషెంట్లకు పోషక విలువలు కలిగిన సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ భగవాన్ దాస్, డాక్టర్ శాంతిప్రియ, ఎంపీహెచ్వో హుస్సేన్ రెడ్డి, టి.బి సూపర్వైజర్ రాజు, పి హెచ్ ఎన్, పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం వితరణ

- లోకికత్వం చాటిన ముస్లిం దంపతులు

**టీ మీడియా, నవంబర్ 28, పెబ్బేరు:**
పెబ్బేర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు యండీ. మజీద్ ఫజీదాబేగం కో ఆప్షన్ సభ్యులు తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో 41 రోజు మండలదీక్ష వహించిన అయ్యప్ప భక్తులకు మంగళవారం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా టీ మీడియాతో ఆయన మాట్లాడారు. ఆయన మాటల్లో... నా దృష్టిలో కులమతాలంటూ ప్రత్యేకంగా ఏవీలేవు. ఇవన్నీ మానవుని అవసరం కోసం కల్పించుకున్నవే. మానవులకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని సర్వశాస్త్రాలు చెబుతున్నాయి. ప్రతి మానవులలో ఆ భగవంతుడు ఉన్నాడు. ప్రతీ మానవుడు మంచి చెడులను గ్రహించి వివేకవంతుడు కావాలి. మానవ జన్మ ఎత్తినందుకు పలువురికి సాయపడాలి. జీవితం నీటిపై బుడగ వంటిది. ఎవరి జీవిత ఆట ఏ విధంగా ముగుస్తుందో... ఆ.. అల్లాకు మాత్రమే తెలుసు. ఉన్నన్ని రోజులు మానవుడు పలువురి బాగుకోసం ఉపయోగపడాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సుజాత రాజశేఖర్, ఎండి నిజాం, అయ్యప్ప గురు స్వాములు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలతో మాది రక్త సంబంధం



- రాహల్, ప్రియాంకా గాంధీ

**టీ మీడియా, నవంబర్ 28, హైదరాబాద్:**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తుఫాన్ రాబోతుందని, తాము అధికారం చేపట్టడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమాను వ్యక్తం చేశారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాజస్థాన్ సీఎం ఆశోక్ గెహ్లాట్ . టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో కలసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. తెలంగాణలో తమది రక్త సంబంధమన్నారు. తాము తెలంగాణ ప్రజలతో రాజకీయ బంధం కోరుకోవడం లేదన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, తాను, తన సోదరి ప్రియాంక గాంధీలు తెలంగాణ ప్రజలతో ఆత్మీయ బంధాన్ని కోరుకుంటున్నట్టుగా ఆయన చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని ఆయన చెప్పారు. ప్రియాంక గాంధీ, నేను ఢిల్లీలో మీ కోసం సైనికులుగా పనిచేస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను రాహుల్ గాంధీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే తొలి కేబినెట్ సమావేశంలోనే ఈ ఆరు గ్యారంటీల అమలుకు తీర్మానం చేయనున్నట్టుగా రాహుల్ గాంధీ వివరించారు. భారత్ జోడోయాత్రలో తాను ఒక్కటే చెప్పానన్నారు. విద్వేష దేశం మనకు అవసరం లేదని చెప్పానన్నారు. ప్రేమతో ఏదైనా సాధించవచ్చని ఆయన గుర్తు చేశారు. తనపై మోడీ సర్కార్ 24 కేసులు పెట్టారని ఆయన విమర్శించారు. తన ఎంపీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. అంతేకాదు తన ఇల్లును కూడ లాక్కొన్నారని ఆయన ఆరోపించారు. కోట్లాది మంది హృదయాల్లో నా ఇల్లు ఉందని చెప్పారు. కేసీఆర్ కు అవసరమైనప్పుడు కేంద్రం సహకరిస్తుందని ఆయన విమర్శించారు. మోడీ సర్కార్ కు బీఆర్ఎస్ సహకరిస్తుందని రాహుల్ గాంధీ ఆరోపించారు.



## తెలంగాణ అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యం

**టీ మీడియా, నవంబర్ 28, పెద్దమందడి :**
నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భాగంగా చివరి రోజు ప్రచారం పెద్దమందడి మండలంలో జోరుగా సాగింది. ప్రచారంలో మాజీ మంత్రివర్యులు, టి పి సి సి క్రమశిక్షణ కమిటీ చైర్మన్, డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి, మెగా రెడ్డి సతీమణి తూడి శారద, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సి. పెంటన్న యాదవ్. పెద్దమందడి మండల్ ఎంపీపీ డాక్టర్ టి. రఘు ప్రసాద్, సింగల్ విండో మాజీ చైర్మన్, ఐ.సత్తి రెడ్డి, మాజీ జెడ్పిటిసి ,వెంకటస్వామి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ,గట్టు మన్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ,గట్టు దయాకర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్, గట్టు రాజు, మోజర్ల గ్రామ అధ్యక్షుడు, జి,శంకర్ రెడ్డిగారు.రఘు మా రెడ్డి, రామకృష్ణారెడ్డి గారుపాల్గొన్నారు. ప్రచారంలో శారద గారు మాట్లాడుతూ, గురువారం 30నా జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి తూడి మెగా రెడ్డి ని గెలిపించాలని అన్నారు. చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణలో కెసిఆర్ పని అయిపోయిందని చెప్పారు. 30న పోలింగ్ రోజు కెసిఆర్ కు సినిమా చూపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజల నుండి వస్తున్న ఆదరణ ఉత్సాహాన్ని చూస్తుంటే అధికార పక్షానికి వెన్నులో వణుకు పుడుతుందని ధ్వజమెత్తారు. మండలంలో కొన్ని గ్రామాలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాలువలు తొవ్విన నిరుపయోగకంగా ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కాలువలకు నీరు వదిలి పంటలకు సాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడతామని విన్నవించారు. 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తూడి మెగా రెడ్డి గుర్తు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను క్లుప్తంగా వివరించారు.
మహాలక్ష్మి మహిళలకు. ప్రతినెలా 2500, గ్యాస్ సిలిండర్ ?500కె
ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. రైతు భరోసా. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15000, వ్యవసాయ కూలీలకు12000, వరిపంటకు 500 బోనస్. గృహ జ్యోతి, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్లు. ఇల్లు లేనివారికి ఇంటి స్థలం, 5 లక్షలుయువవికాసం. విద్యార్థులకు విద్యాబరోసా కార్డు 5లక్షలు చేయూత. నెలవారీ ఫించన్ 4000, రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా 10లక్షలు, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తూడి మెగా రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూన్నాను. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల నాయకులు, గ్రామ నాయకులు,వార్డు మెంబెర్లు, యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముగిసిన ఇంటింటి ప్రచారం

**టీ మీడియా, నవంబర్ 28, రేవల్లి :**
మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో బిఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్ మంగళవారం ఉదయం ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం కోసం తన ఐపీఎస్ ఉద్యోగాన్ని త్యాగం చేసిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగం కోసం అయినా ప్రజలందరూ ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మధ్య మహేష్ గ్రామ అధ్యక్షులు మధు యాదగిరి హుస్సేన్ దేవేందర్ సురేష్ రామకృష్ణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఆక్వా రైతులను జగన్ ప్రభుత్వం దెబ్బతీసింది

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

**టీ మీడియా, నవంబర్ 28, కోనసీమ :**
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర కోనసీమ జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా లోకేశ్ ఆక్వా రైతులతో సమావేశమయ్యారు. ఆక్వా రైతులు తమ సమస్యలను లోకేశ్ కు వివరిస్తూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ%౹ా% ఆక్వా రైతులను జగన్ ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందని అన్నారు. జగన్ పాలనలో ఆక్వా హాలిడే ప్రకటించాల్సిన తీవ్ర పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆక్వా రైతులకు సమస్యలు లేకుండా చేస్తామని.. సీడ్, ఫీడ్, కరెంటు చార్జీలు తగ్గేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆక్వా ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. కాగా, లోకేశ్ యువగళం మంగళవారం అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో కొనసాగింది. కొన్నిరోజుల కిందట వైసీపీకి రాజీనామా చేసిన ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు టీడీపీలో చేరగా, వారికి లోకేశ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. భట్నవల్లిలో లోకేశ్ యువతతో ముఖాముఖి నిర్వహించారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- మరోమారు అవకాశం ఇవ్వండి
- గౌని బుచ్చారెడ్డి



**టీ మీడియా, నవంబర్ 28, పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలోని రెండవ వార్డులో కేసీఆర్ మేనిఫెస్టో ప్రచారం జోరుగా సాగింది. మంగళవారం ప్రచారాలకు చివరి రోజు కావడంతో పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి అధ్యక్షతన పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వార్డులోని ప్రజలకు కేసీఆర్ మేనిఫెస్టో పై వివరించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి వార్డులోని ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసిన సేవలు చిరకాలం గుర్తు ఉంటాయని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లాకు చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. వీరి సేవలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలు వృద్ధాప్యంలో మరొకరిపై ఆధారపడకుండా ఆసరా పెన్షన్లు, నిరుపేదలైన ఆడబిడ్డ కలిగిన వారికి కల్యాణ లక్ష్మి, ముస్లిం నిరుపేదలకు షాదీ ముబారక్, అనారోగ్యంతో ఆసుపత్రిపాలైతే వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్, ఆడబిడ్డ ప్రసవం అనంతరం ఇబ్బందులు పడకూడదని ఆమెకు తన కూతురికి కేసీఆర్ కిట్లు, ఆడబిడ్డ ప్రసవం అనంతరం అమ్మఒడి వాహనం ద్వారా తన ఇంటి గుమమ్మం ముందుకు తల్లిని కూతురు క్షేమంగా చేర్చే అమ్మఒడి పథకం, లక్షల ఎకరాలకు పంటలకు నీరు అందించేందుకు చెరువుల పూడికతీత మిషన్ కాకతీయ, రాష్ట్ర ప్రజలకు మంచినీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంటింటికి కొలాయి, పంట పెట్టుబడి మద్దతు రైతుబంధు, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతు కుటుంబానికి ధీమాగా రైతు భీమా, గ్రామాలకు వెళ్లే రహదారులన్నీ అస్తవ్యస్తంగా ఉండటంతో ఇది సమంజసం కాదని, రాష్ట్రంలోని ప్రతి గ్రామానికీ నాణ్యమైన సీసీ రోడ్లు మొదలైన పథకాలు అమలుచేసిన ఘనత సీయం కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ పథకాల ద్వారానే కెసిఆర్ ముఖ్యమంత్రి రెండు సార్లు కాగలిగారని, తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ సీఎం కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జరిగిన అభివృద్ధిని వార్డు ప్రజలు దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటు వేసి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించుకుందామని వార్డు ప్రజలను కోరారు. ఎలక్ట్రానిక్ మిషన్లో రెండవ నెంబరు పై ఓటు వేయాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అక్కమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లపురెడ్డి శ్రీధర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు జ్ఞానేశ్వర్ రెడ్డి, ఐజాక్, శంకర్ నాయుడు, డి.నాగన్న, గంధం వెంకటయ్య, బాబు, శాంతన్న, గోవిందు, రాములు, జీబీఆర్ యువసేన నాయకులు, పార్టీ మహిళలు, యువకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 144 సెక్షన్ అమలు చేసిన ఎస్పీ రక్షిత కె.మూర్తి

**టీ మీడియా, నవంబర్ 28, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు - 2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు వనపర్తి జిల్లాలోనీ 076-దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలో కొత్తకోట, మదనపూర్, 077-మక్తల్ నియోజకవర్గంలో ఆత్మకూరు, అమరచింత, 078-వనపర్తి నియోజకవర్గంలో రేవల్లి, గోపాల్పేట, వనపర్తి, గణపురం, పెద్దమందడి, పెబ్బేరు మరియు శ్రీరంగాపూర్ మండలల్లో 085-కొల్లాపూర్ నియోజక వర్గంలో పానగల్, వీపనగండ్ల, చిన్నంబాయి మండలలో తేది నవంబర్ 28 సాయంత్రం 5:00 గంటల నుండి తేదీ నవంబర్ 30 సాయంత్రం 5:00 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. వనపర్తి జిల్లా పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు.రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## ఈడి నోటీసులపై స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

**టీ మీడియా, నవంబర్ 28, చెన్నై :**




తమిళనాడు కలెక్టర్లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) ఇచ్చిన నోటీసులపై మంగళవారం మద్రాస్ హైకోర్టు స్టేవిధించింది. రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె. నంతకుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ ఎస్.ఎస్. సుందర్, జస్టిస్ సుందర్ మోహినీలతో కూడిన ద్విసభ ధర్మాసనం తమ నిర్ణయాన్ని ఈ నెల 28కి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేడు ఈడి నోటీసులపై స్టే విధించింది. ఇసుక మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను అందించేందుకు వివిధ తేదీల్లో కలెక్టర్లు వ్యక్తిగత హాజరును తప్పనిసరి చేసిన ఈడి సమన్లు చెల్లుబాటు కానివిగా ప్రకటించాలని పిటిషన్ పేర్కొంది. రాష్ట్రంలో అక్రమంగా ఇసుక మైనింగ్ చేపడుతున్నారని ఆరోపిస్తూ అరియాలూర్, వెల్లోర్, తంజావూర్, కరూర్, మరియు తిరుచినాపల్లి జిల్లాల కలెక్టర్లకు ఈసి నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే.

## కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

**టీ మీడియా, నవంబర్ 28, రాజస్థాన్ :**



రాజస్థాన్‌లోని కోటాలో గత కొన్ని రోజులుగా విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. నీట్ కు సిద్ధమవుతున్న 20ఏళ్ల విద్యార్థి తాను అద్దెకు ఉండే గదిలో నిన్న ఉరివేసుకున్నాడు. అతడిని పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఫరీద్ హుస్సేన్‌గా గుర్తించారు. కోటాలో ఈ ఏడాది ఇది 28వ ఆత్మహత్య. ఫరీద్ తనలానే పరీక్షలకు శిక్షణ పొందుతున్న మరికొందరితో కలిసి నగరంలో ఓ గదిలో అద్దెకు ఉంటున్నాడు. నిన్న సాయంత్రం నాలుగు గంటల వరకు ఫరీద్‌తో తాము కలిసే ఉన్నామని అతడి రూమ్మేట్స్ తెలిపారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో గది లోపలి నుంచి గడియపెట్టి ఉందని, తలుపు తట్టినా తీయకపోవడంతో ఇంటి యజమానికి విషయం చెప్పినట్టు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గది తలుపులు తెరిచారు. లోపల సీలింగ్‌కు వేలాడుతున్న హస్సేన్‌ను ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఫరీద్ ఆత్మహత్యకు కారణం తెలియదని, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## బాండ్ పేపర్లంటూ కాంగ్రెస్ మొసలి కన్నీళ్లు

- ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, నవంబర్ 28, నిజామాబాద్ :**
కాంగ్రెస్ మొసలి కన్నీళ్లకు బలైతే ఐదేళ్లు బాధ పడతారని, 11 సార్లు పాలించిన కాంగ్రెస్ పాలనలో కరెంట్ సరిగ్గా లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. నిజామాబాద్‌లో మంగళవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లు బాండ్ పేపర్లతో డ్రామాలు చేస్తున్నారన్నారు. 30-40 ఏళ్ల నుంచి కాంగ్రెస్‌లో ఉన్న నాయకులకు బాండ్ పేపర్లు రాసిచ్చే పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. కర్ణాటకలో ఇలాగే బాండ్ పేపర్లు రాసిచ్చి మాట తప్పారన్నారు. 9 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ హయాంలో 24 గంటల కరెంట్ ఇచ్చామని, 50 ఏళ్లలో 41 రిజర్వాయర్‌లు నిర్మిస్తే 9 ఏళ్లలో 107 రిజర్వాయర్‌లు బీఆర్ఎస్ హయాంలో నిర్మించామని పేర్కొన్నారు. పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు దిగజారి మోసం చేస్తారన్నారు. కర్ణాటకలో సంతకాలు చేసి 100 రోజులు అవుతున్నా ఒక్క కార్యక్రమం కూడా మొదలు పెట్టలేదన్నారు. మోదీ అధికారంలో ఉన్న కేంద్రంలో 13 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని, ఒక్కటంటే ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. తెలంగాణకు వచ్చి యువతతో సమావేశాలు నిర్వహించి రెచ్చ గొడుతున్నారని మండిపడ్డారు.



## టన్నెల్ కార్మికులకు 5 మీటర్ల దూరంలో రెస్క్యూ బృందం

**టీ మీడియా, నవంబర్ 28, డెహ్రాడూన్:**
ఉత్తరాఖండ్‌లోని సిల్కియారా టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. 41 మంది కార్మికులను రక్షించేందుకు డ్రిల్లింగ్ జరుగుతోంది. అయితే రెస్క్యూ బృందానికి మరో 5 మీటర్ల దూరంలోనే కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పైప్‌లైన్‌లో ఉన్న శిథిలాలను తొలగిస్తున్నారు. ర్యాట్ హోల్ మైనర్లు మాన్యువల్ డ్రిల్లింగ్ చేస్తున్నారు. నేటికి రెస్క్యూ ఆపరేషన్ 17వ రోజుకు చేరుకున్నది. మాన్యువల్ డ్రిల్లింగ్ 50 మీటర్ల దూరం దాటేసినట్లు అధికారులు చెప్పారు. ర్యాట్ హోల్ మైనింగ్‌కు చెందిన 24 మంది సిబ్బంది మాన్యువల్ డ్రిల్లింగ్ చేస్తున్నారు. సురక్షితమైన మార్గాన్ని వేసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులకు.. రెస్క్యూ బృందం మరో అయిదు మీటర్ల దూరంలో ఉంది. రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న టన్నెల్ వద్దకు ఇవాళ ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ థామి వెళ్లారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## సీఈఓ వికాస్ రాజ్





**టీ మీడియా, నవంబర్ 28, హైదరాబాద్ :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ చెప్పారు. 13 నియోజకవర్గాల పరిధిలో నాలుగు గంటలకే ఎన్నికల ప్రచారం ముగిసింది. సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైందని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.26 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వారిలో 1,62,98,418 మంది పురుషులు, 1,63,01,750 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. థర్డ్ జెండర్ ఓటర్లు 2,676 మంది, సర్వీస్ ఓటర్లు 15,406, ఓవర్సీస్ ఓటర్లు 2,944 మంది ఉన్నారని వికాస్ రాజ్ తెలిపారు. 119 నియోజకవర్గాల్లో 2290 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర పోలీసులతోపాటు కేంద్ర బలగాలు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఎన్నికల విధుల్లో లక్ష మంది పాల్గొంటున్నారని అన్నారు. తెలంగాణ పోలీసులు 65వేల మంది, 18 వేల మంది హోంగార్డులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. మొత్తం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో లక్ష మంది భద్రతా సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. 375 కంపెనీల కేంద్ర బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారన్నారు. స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 19,375 ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని వికాజ్ రాజ్ చెప్పారు. బుధవారం సాయంత్రం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ప్రచారం నిలిపేయాలని స్పష్టం చేశారు. అలాగే సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం నిలిపేయాలని చెప్పారు. రేపు ఎన్నికల సిబ్బంది సామగ్రి పంపిణి చేస్తాం అని వికాస్ రాజ్ చెప్పారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఇక వివిధ పార్టీల పోలింగ్ ఏజంట్లు ఉదయం 5.30 గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా, అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 166 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు ఏర్పడకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణకు పిలుపునివ్వడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని నియమించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఐదంచెల భద్రత ఉంటుందన్నారు. 10 వేలకు పైగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 4000 ఎన్నికల నేపథ్యంలో బుధ, గురు వారాల్లో హైదరాబాద్ జిల్లా పరిధిలోని విద్యా సంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్థ గంట వరకూ ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపైనా నిషేధం విధించారు. ఈ నెల 30న పోలింగ్, వచ్చే నెల మూడో తేదీన కౌంటింగ్ జరుగనున్నది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల నిఘా ఉంటుంది. 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఉంటుందని వికాస్ రాజ్ చెప్పారు.




## ఇజ్రాయెల్-హమాస్ మధ్య
# కాల్పుల విరమణ
## మరో రెండు రోజులు పొడిగింపు

**టీ మీడియా, నవంబర్ 28, గాజా:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధానికి మరో రెండు రోజులు విరామం లభించింది. ఇరుపక్షాల మధ్య గత వారం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం సోమవారం రాత్రితో ముగిసింది. దీంతో మరో రెండు ఒప్పందాన్ని పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు ఇజ్రాయెల్, హమాస్ మధ్య మధ్యవర్తిత్వంవహిస్తున్న ఖతార్ విదేశాంగ శాఖ ప్రకటించింది. అయితే గాజా స్ట్రిప్‌లో కాల్పుల విరమణ పొడిగింపు అమలులో ఉన్న రోజులు అదనంగా 10 మంది చొప్పున బందీలను హమాస్ విడుదల చేయాల్సి ఉంటుంది. ఇజ్రాయెల్ కూడా మరో 33 మంది ఖైదీలను విడుదల చేయనుంది. ఈ మేరకు ఇరుపక్షాలు ఒక అవగాహనకు వచ్చాయి. తొలుత కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా నాలుగు విడుతల్లో 69 మంది బందీలను హమాస్ విడుదల చేసింది. ఇజ్రాయెల్ అధికారులు 117 మంది పాలస్తీనియన్ ఖైదీలను జైలు నుంచి విడిచిపెట్టారు. ఆదివారం అర్ధరాత్రి నాటికి మూడు విడుతల్లో 58 మందిని వదిలేసిన హమాస్.. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మరో 11 మందిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. వారిలో ముగ్గురు ఫ్రెంచ్ జాతీయులు ఉండగా, ఇద్దరు జర్మనీ, ఆరుగురు అర్జెంటీనాకు చెందినవారు ఉన్నారు.



## పపువా న్యూగినియాలో
# భారీ భూకంపం..
## టిబెట్, పాకిస్థాన్‌లోనూ ప్రకంపణలు

**టీ మీడియా, నవంబర్ 28, సిడ్నీ:**
పసిఫిక్ మహాసముద్రంలోని ద్వీపదేశం పపువా న్యూగినియాలో భారీ భూకంపం వచ్చింది. మంగళవారం తెల్లవారుజామున 3.16 గంటలకు సముద్ర తీరానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న వెకెక్ సమీపంలో భూమి కంపించింది. దీని తీవ్రత 6.5గా నమోదయిందని యూఎస్ జీయోలాజికల్ సర్వే తెలిపింది. వెకెక్‌కు 12 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని వెల్లడించింది. కాగా, భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం లేదని పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం ప్రకటించింది. టిబెట్‌లో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన జిజాంగ్, పాకిస్థాన్‌లో కూడా భూమి కంపించింది. తెల్లవారుజామున 3.45 గంటలకు జిజాంగ్‌లో 5.0 తీవ్రతతో భూకంపం వచ్చిందని నేషనల్ సెఇంటర్ ఫర్ సీస్మోలీజీ తెలిపింది. అదేవిధంగా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ సమీపంలో కూడా భూ ప్రకంపణలు వచ్చాయి. మంగళవారం తెల్లవారుజామున 3.38 గంటలకు 4.2 తీవ్రతతో భూమి కంపించిందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. కాగా, ఈ మూడు భూకంపాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదని అధికారులు చెప్పారు.




## నాల్గవ విడతలో 33 మంది
# పాలస్తీనియన్లు విడుదల

**టీ మీడియా, నవంబర్ 28, గాజా :** ఇజ్రాయిల్ -హమాస్ మధ్య నాల్గవ విడత బందీల విడుదలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున 33 మంది పాలస్తీనియన్లను జైళ్ల నుండి విడుదల చేసినట్లు ఇజ్రాయిల్ తెలిపింది. వీరంతా ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ నగరమైన రమల్లాకు తరలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 11 ఇజ్రాయిల్ బందీలను గాజాస్ట్రిప్ నుండి సోమవారం రాత్రి హమాస్ విడుదల చేసింది. ఆ 11 మందిలో మహిళలు, చిన్నారులు ఉన్నారు. నాలుగురోజుల కాల్పుల విరమణలో భాగంగా ఇప్పటివరకు సుమారు 240 మంది బందీలలో 62 మందిని విడుదల చేశారు. ఇజ్రాయిల్ -హమాస్ మధ్య కాల్పుల విమరణ ఒప్పందాన్ని మరో రెండు రోజులు పొడిగించేందుకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి సోమవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఖతార్, ఈజిప్ట్ ఈ ఒప్పందంలో మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నాయి. అయితే శాశ్వత కాల్పుల విరమణకు అంగీకరించాలని అంతర్జాతీయ సమాజం ఒత్తిడి చేస్తోంది. ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న అమానవీయ దాడిలో ఇప్పటి వరకు 14,854 మంది పాలస్తీనియన్లు మరణించగా, 37వేల మంది గాయపడ్డారు. మరో 6,800 మంది శిథిలాల కింద సమాధి కావడమో, చనిపోవడమో జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

## తెలంగాణాలో కాంగ్రెస్‌నే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది
### రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్

**టీ మీడియా, నవంబర్ 28, హైదరాబాద్ :**
తెలంగాణాలో కాంగ్రెస్‌నే గెలుస్తుంది. ఆ పార్టీనే ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో గెహ్లాట్ మాట్లాడుతూ.. 'ఐదు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్‌నే అధికారంలోకి వస్తుంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలే దానికి కారణం. రాజస్థాన్‌లో కంటే.. తెలంగాణాలో ఇచ్చిన హామీలు ప్రజల్ని ఆకట్టుకునేలా ఉన్నాయి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం అన్నది కాంగ్రెస్ పార్టీతోపాటు, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేల మంత్రం. ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి వివిధ రాష్ట్రాల్లో జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత తెలంగాణాకు మరిన్ని హామీలు చేర్చబడతాయి.' అని గెహ్లాట్ అన్నారు. అలాగే తెలంగాణలో సుపరిపాలన లేదు. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలూ రెండూ ఒక్కటే.. ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. గత తొమ్మిదేళ్లలో దేశంలో ఎక్కడ చూసినా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, తెలంగాణ, గుజరాత్ వంటి రాష్ట్రాల్లోనూ పేపర్ లీకేజీలు జరుగుతున్నా.. దేశంలో పేపర్ లీకేజీలపై కఠిన చట్టాలు చేసిన ఏకైక రాష్ట్రం రాజస్థాన్. జీవిత ఖైదు నిబంధనతో చట్టాన్ని ఆమోదించాం. పేపర్ లీక్ కేసులపై చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వాలను పడగొట్టేందుకు బిజెపి గుర్రపు వ్యాపారం చేస్తోంది. ఈ వ్యాపారం ద్వారానే మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలను కూల్చివేసిందని ఆయన అన్నారు. కాగా, నవంబర్ 30వ తేదీ తెలంగాణాలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3వ తేదీన వెలువడనున్నాయి.






## కేసీఆర్ ది నమ్మకద్రోహం : జైరాం రమేష్

**టీ మీడియా, నవంబర్ 28, కరీంనగర్ :**
తొమ్మది ఏళ్ళల్లో తెలంగాణకు కేసీఆర్ చేసింది ఏమీ లేదని, నమ్మక ద్రోహమని ఏఐసీసీ నాయకుడు జైరాం రమేష్ అన్నారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ పీరియడ్ అయిపోయిదని, కాంగ్రెస్ గ్యారెంటీ పీరియడ్ మొదలు కానుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెలరోజులకు జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామన్నారు. రైతు బంధు హరీష్ రావు వల్ల ఆగిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రకటించిన రైతు బంధు అమలవుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సచివాలయంకు సీఎం వస్తారని, ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

